# శ్రీ శాంతి ఆశ్రమం
# శతజయంతోత్సవ సంచిక



**భగవంతుడు ఒక్కడే - వివిధ నామ రూపములతో పిలువబడును.**


**ద మిషన్ ఆఫ్ పీస్ - శ్రీ శాంతి ఆశ్రమం**

శ్రీ శాంతి ఆశ్రమం పోస్ట్, (వయా) శంఖవరం - 533 446.

తూ॥గో॥ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

ఫోన్ : 7382009962

# శ్రీ శాంతి ఆశ్రమం శతజయంత్యోత్సవ సంచిక


ప్రచురణ : **21.1.2017 (పూజ్యశ్రీ ఓంకార స్వామీజీ 123వ జన్మదినోత్సవం)**

ప్రతులు : **1000**

ప్రకాశకులు : **ద మిషన్ ఆఫ్ పీస్ - శ్రీ శాంతి ఆశ్రమం**
శ్రీ శాంతి ఆశ్రమం పోస్ట్, (వయా) శంఖవరం – 533 446.
తూ॥గో॥ జిల్లా, ఆంధ్రప్రదేశ్.
ఫోన్ : 7382009962

ముద్రణ : **తిరుమల పబ్లికేషన్స్**
సూర్యారావుపేట, కాకినాడ
ఫోన్ : 0884–2343454, 99485 98966



## కృతజ్ఞతాభివందనములు

**ఈ సంచిక ముద్రణకు పూర్తిగా ఆర్థిక సహాయం అందించిన వారు**
**ఆశ్రమవాసిని శ్రీమతి పందిరి లక్ష్మీగారు.**
**వారిని వారి కుటుంబ సభ్యులను భగవంతుడు అనుగ్రహించుగాక!**
**పరమపూజ్య శ్రీశ్రీశ్రీ ఓంకారస్వామి మరియు**
**పూజ్య జ్ఞానేశ్వరీ మాతాజీవారు అనుగ్రహింతురు గాక.!**

**- ఆశ్రమ యాజమాన్యం**

# సంపాదక వర్గము

| | |
|---|---|
| **డా॥ వీపూరి సుదర్శన్** | రీడర్, చరిత్ర శాఖాధిపతి,<br>వి.యస్.యమ్. కళాశాల,<br>రామచంద్రపురం. |
| **స్వామిని వినమ్రానంద సరస్వతి** | ఉత్తరాధికారిణి,<br>శ్రీ శాంతి ఆశ్రమం. |
| **డా॥ ఎమ్.వి. భారతలక్ష్మి** | విశ్రాంత ప్రధానాచార్యులు,<br>పి.ఆర్. కళాశాల, కాకినాడ. |
| **బ్రహ్మచారిణి వాసవి** | శ్రీ శాంతి ఆశ్రమం. |
| **శ్రీ ఆలూరు మోహన శర్మ** | శ్రీ శాంతి ఆశ్రమం. |
| **శ్రీమతి పందిరి లక్ష్మి** | శ్రీ శాంతి ఆశ్రమం. |
| **శ్రీ ఆకొండి సూర్యప్రకాశరావు** | తెలుగు పండితులు,<br>శ్రీ శాంతి పాఠశాల |
| **శ్రీమతి వాడ్రేవు శారద** | శ్రీ శాంతి ఆశ్రమం. |

# శ్రీ శాంతి ఆశ్రమ శత జయంతికి మా కృతజ్ఞత

ఎవరు ఏ చిన్న, పెద్ద సహాయము చేసినా, ఏ కార్యములు చేసినా కృతజ్ఞతను తెలుపుచుందుము. భగవంతుని అనుగ్రహముచే వంద సంవత్సరములు పూర్తి చేసుకొన్న శ్రీ శాంతి ఆశ్రమానికి కృతజ్ఞతను తెలుపవలసి యున్నది గదా!

ఈ మారుమూలలను యింత విశాలమైన ఆశ్రమాన్ని స్థాపించారని ఎవరైనా శ్రీ స్వామీజీని అడుగుచుండిన, నేను స్థాపించలేదు. భగవంతుడే స్థాపింపజేసెను అని జెప్పుచుండెడివారు. అందుచే ఆ భగవంతునికి మరల, మరల కృతజ్ఞతా వందనములు అర్పించుచూ, ఆ దయామయుని స్మరించుట తప్ప మరేమి చేయగలము?

శ్రీ శాంతి ఆశ్రమ స్థాపనలో అడవి ప్రాంతాన్ని ఎంతో శ్రమపడి దైవ ప్రేరణతో ఆశ్రమాన్ని శాంతియుతముగ తీర్చిదిద్దిన పూజ్యశ్రీ స్వామీజీ పవిత్ర పాదపద్మములకు హృదయ పూర్వకమైన కృతజ్ఞతా వందనములు అర్పించుచుంటిమి.

**"ఎందరో మహానుభావులు అందరికీ వందనములు"** అని త్యాగరాజులునుడివినట్లు ఈ వంద సంవత్సరములలో ఎంతోమంది మహనీయులు, మహాత్ముల పవిత్ర పాదసన్నిధిచే పునీతమైనది శాంతి ఆశ్రమము. వారందరికీ భక్తి పూర్వకమైన కృతజ్ఞతలు.

పూజ్యశ్రీ స్వామీజీతో పాటు అహర్నిశములు ఈ వంద సంవత్సరములలో ఆశ్రమాభివృద్ధికి రాత్రింబవళ్ళు కృషిచేసి, సేవలు చేసిన ఆశ్రమాభిమానులు, శ్రేయోభిలాషులు, భక్తులకు ప్రేమ పూర్వకమైన కృతజ్ఞతా వందనములు తెలుపవలసిన బాధ్యతగదా!

ఆశ్రమ పోషణ ఏ విధముగా జరుగును అని వచ్చిన భక్తులు అడుగుచుండిన, ఎవరి అనుగ్రహము, ప్రేరణచే స్థాపించబడినదో, పక్షులు వగైరా జంతుజాలమునకు ఎవరు ఆహారమును సమకూర్చుచుండెనో ఆయనే జూచుకొనునని శ్రీ స్వామీజీ జెప్పెడివారు. ఆ విధముగానే ఈ వంద సంవత్సరములు ఆర్థికముగ అనుకోని విధముగ భక్తులు, శ్రేయోభిలాషులు, అభిమానుల సహాయ, సహకారములతో జరిగెను. ఆ భక్తులందరికీ ప్రేమపూర్వకమైన కృతజ్ఞతావందనములు.

ఆశ్రమ స్థాపనలో ఈ చుట్టు పట్ల యున్న చిన్న చిన్న గ్రామములలో చదువు ఏమిటో, వైద్యమన్న ఏమిటో తెలియని రోజులలో చిన్న పాఠశాల, ఆసుపత్రి వగైరాలు శ్రీ స్వామీజీ ప్రారంభించిరి. అవే ఈ నాటికి కొనసాగుచున్నవి.

శ్రీ స్వామీజీ తరచు **"ఈ శరీరములో వున్నప్పుడు జేసిన సేవ కన్న, శరీరము వదలిన తరువాతనే హెచ్చు సేవ జరుగును"** అనెడివారు. ఆ విధముగానే ఆశ్రమ పురోభివృద్ధి, ఆశ్రమశాఖల అభివృద్ధి గాంచుచున్న, ఆశ్చర్యముగానే వుండును. ఇంతకీ ఏదో ఒక పవిత్రమైన దివ్యశక్తి అందరి ద్వారా పనిచేయుచున్నది. మరొకసారి ఆ పరమ పవిత్రమైన దివ్యశక్తికి మనఃపూర్వకమైన కృతజ్ఞతావందనములు అర్పించుచుంటిని.

భగవంతుడు అందరినీ సుఖశాంతులతో సదా బ్రోచుగాకయనియే మా నిత్య ప్రార్థన.

లోకాస్సమస్తా సుఖినోభవంతు

ఓం శ్శాంతి, శ్శాంతి, శ్శాంతి ః

**– పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ**

**ఆధ్యాత్మిక అధిపతి**

Estd. - 1917 ÓM Regd. 8/1953 - 54
PAN No : AAA TT 2390 J

SRI SANTI ASHRAM
(THE MISSION OF PEACE)
Santi Ashram P.O. (Via) Sankhavaram, E.G.Dt.,A.P. Pin : 533 446. (Ph : 7382009962)
Founder : H.H. SWAMI OMKAR Spiritual Head : JNANESWARI MATHA
Branches : Lawson's Bay Colony, VISAKHAPATNAM - 530 017. (Ph : 0891-2538689), Ashoknagar, KAKINADA - 533 004, Stuvartpeta, PITHAPURAM. E.G.Dt. A.P., Peace Centre, KOTAGIRI - 643 217, T.N. (Ph : 04266-271945)

# దివ్య పురుషులు - స్వామి ఓంకార్

**ఓం శ్రీ ఓంకారాయ నమః**
**ఏకో దేవః సర్వభూతేషు గూఢః**
**సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా।**

శ్వేతాశ్వతరోపనిషత్తు అ6-11 శ్లో

ఏకమైన దివ్య చైతన్యశక్తి సర్వజీవరాసులలో నిక్షిప్తమై ఉన్నది. విశ్వమంతా వ్యాపించి, సకల జీవరాశి యందు నివసించి ఉన్న, సర్వప్రాణుల యందు వెలుగొందుచున్న ఈశ్వరుని దర్శించే విశ్వాత్మభావన కలిగిన, దివ్యపురుషులైన శ్రీ ఓంకార్ స్వామివారి దివ్య పాద పద్మములకు సాష్టాంగ ప్రణామాలు.

పూజ్య ఓంకార్ స్వామివారు అందించిన శాంతి మార్గములో శాంతి ఆశ్రమ కార్యాభారాన్ని నిర్వహిస్తు అందరినీ ప్రేమ, శాంతి సోపానములలో నడిపిస్తూ వున్న దివ్య మాతృ స్వరూపిణి పూజ్య జ్ఞానేశ్వరి మాతాజీవారి దివ్యచరణములకు నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమోనమః

సర్వాత్మ తాదాత్మ్యం చెందిన దివ్య పురుషుడ్ని సూర్యునితో పోల్చవచ్చునని స్వామి రామతీర్థ అంటారు. సూర్యగతి సరళరేఖలో సర్వత్రా వ్యాపిస్తుంది. అదేవిధంగా స్వామి వారి హృదయాంతరాళము ఈశ్వర భావనతో అనంతంగా వ్యాప్తి చెందినది. స్వామి రామతీర్థ బోధనలచే ఉత్తేజము చెంది, అతి బాల్యమునందే హిమాలయ పర్వతములకేగి తపోధనులై, సమస్త శోకభయ ఆందోళనల నుండి శరీర అభిమానముల నుండి, సమస్త స్వార్థముల నుండి, అహంభావం నుండి విడివడిన ముక్త పురుషులు వారికి లవమేశమైనను స్వార్థం లేదు.

సరళరేఖలో స్వార్థావరణ ఉంటుందా? సరళరేఖ సరళరేఖయే! దీనిలో ఖండత్వం ఉండదు. అది ఒక ఆవరణ కల్పించదు. ఇటువంటి కోవకు చెందినవారు స్వామి ఓంకార్. విశాల హృదయం కలవారు కనుకనే తోటపల్లి కొండల మధ్య పులులు, చిరుతలు, అనేక వన్యమృగములు సంచరిస్తూ ఎటువంటి సౌకర్యములు లేని సమయంలో భగవత్ ప్రేరణచే దివ్య సంకల్పంతో 1917వ సం॥లో విశ్వశాంతికై శాంతి ఆశ్రమం స్థాపించిరి. 2017వ సం॥రం. జనవరి 21వ తేదీన శాంతి ఆశ్రమం శతాబ్ది ఉత్సవం జరుపుకోనున్నది. సువిశాలమైన భావములు కలిగిన వారు కనుకనే స్వామీజీ తాను పొందిన పరమశాంతిని యావత్ మానవాళి పొందుటకై **"తూర్పు పడమరల ఉత్తర దక్షిణముల ఈ విశ్వమునందంతటను అందరును నీ దివ్యతేజస్సును గ్రహింతురుగాక"** అన్న ఉపనిషత్తు సారాంశాన్ని సరళమైన మృదువైన పదజాలముతో అందరును గ్రహించేటట్లు, విశ్వశాంతికై శాంతి ప్రార్థన అందించిరి (అసతోమ సత్‌గమయ తమసోమ జ్యోతిర్‌గమయ). ఈ దివ్య తేజస్సును దర్శించాలి, అనుభవించాలి అంటే కష్టమే! కాని మార్గము ఉన్నది.

గౌతమబుద్ధుడు శ్రావ నగరములో దివ్య సందేశమును ఇస్తున్న సమయంలో ఒక శ్రామికుడు క్షుద్ బాధతో బుద్ధుని దివ్య సందేశము వినడానికి వచ్చెను. తక్షణమే ఆయన సందేశాన్ని నిలిపి, వానికి

తృప్తిగా ఆహారమును పెట్టి తీసుకురమ్మని ఆదేశించిరి. ఆ వ్యక్తి తృప్తి పొందిన పిమ్మట ప్రశాంతంగా వారి సందేశాన్ని అందించిరి. అందుకే అందరూ దివ్యతేజస్సు – పరమశాంతి అనే పర్వత శిఖరాన్ని అధిరోహించాలి అంటే, ప్రథమముగా శారీరక, మనో బుద్ధులను వికసింపజేయాలి. కావున స్వామీజీ చుట్టుప్రక్కల వుండే గ్రామస్తులకు క్షామ సమయములలో క్షుదార్తులకు, దీనులకు, అనాధలకు, వృద్ధులకు అన్నమును, వస్త్రములను ఆశ్రమంలో ఏర్పాటుచేసిరి. గ్రామీణ, కొండప్రాంత బాల బాలికల ప్రజ్ఞను వికసింపజేసి, సదాచారమును వృద్ధి చేసి, స్వశక్తితో జీవించే ఆదర్శమైన ఉన్నత విద్యా బోధనలను గురుకుల పాఠశాలల ద్వారా అందించి భావి ఆదర్శపౌరులుగా తీర్చిదిద్దడానికి విశేషమైన కృషి చేశారు. వైద్యము అందని నిస్సహాయులైన రోగులకు వైద్యులను, వైద్యాలయాలను, ఔషధములను ఏర్పాటుచేసి గ్రామగ్రామాలను సంచరించి వృద్ధులకు, రోగులకు వైద్య సదుపాయం కలిగించారు. మానసిక రోగులకు మనశ్శాంతిని కలిగించారు. పచ్చని మొక్కలను దైవస్వరూపంగా భావించి, సువిశాలమైన ముళ్ళ రాళ్ళతో ఉన్న అరణ్యాన్ని పచ్చని పండ్ల, పుష్ప, ఔషధాలు గల తోటలుగా స్వహస్తములతో కృషి చేసి రమ్యమైన, ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వనముగా తీర్చిదిద్దిరి. బ్రహ్మముహూర్తంలో పక్షుల చిలుకల కిలకిలారావములతో, నెమలి కూతలతో, కోకిల మధుర స్వరములతో, చంచలమైన మనస్సును కూడ శాంతపరచి, ఏకాగ్రతను కలిగిస్తుంది.

జాతి కుల మత వర్గ దేశ బేధములు లేకుండా ప్రతి సాధకులను, జిజ్ఞాసులను, భక్తులను ప్రతి ఉచ్ఛ్వాస నిశ్వాసములలో శాంతిని అనుభవిస్తూ ఓంకారనాదాను సంధానముతోను దివ్యతేజస్సును గ్రహించుటకుగాను ధ్యాన సాధనలు కొనసాగించుటకుగాను, భూగర్భ గుహలను, చక్కటి కుటీరములను, ప్రార్థనా మందిరములను ఏర్పాటు చేసిరి.

స్వామీజీవారు ఏర్పరచిన ఆశయాలను తూచా తప్పకుండా శాంతి మార్గములో ప్రయాణిస్తూ, వచ్చిన వారిని అపార కరుణతో అవ్యాజ ప్రేమతో వసంత ఋతువు వలె శాంతిని అందిస్తున్న మహాయోగిని, జ్ఞాన స్వరూపిణి అయిన జ్ఞానేశ్వరి మాతాజీ మనందరిని ఒకే త్రాటిపైన ఔన్నత్యంగా నడిపించే ఆధ్యాత్మిక శక్తిని ప్రసాదించెదరు గాక!

ఈ రోజు శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నామంటే, **స్వామీజీ వారి దివ్య సంకల్పమునకు, మాతాజీ వారి ఆశయాలకు చేయూతగా ఆశ్రమ ప్రారంభ దశ నుండి నేటివరకు ఎందరో సాధు మహాత్ములు, మహనీయులు అహర్నిశములు శ్రమించి, తన మన ధనములను త్యాగం చేసిరి. ఆశ్రమ యాజమాన్య సభ్యులు, సిబ్బంది, ఆశ్రమ భక్తులు, శ్రేయోభిలాషులు పరిసర గ్రామ ప్రజలు ఆశ్రమ శ్రేయస్సే తమ శ్రేయస్సుగా భావించి, వారి జీవితములను సార్థకం చేసుకొన్న ధన్యజీవులు. వీరందరి శ్రమ కృషి త్యాగముల కారణంగా ఇప్పుడు మనమందరము శాంతి సౌఖ్యములతో ప్రశాంత జీవనమును కొనసాగిస్తున్నాము. వీరందరికి నమస్సుమాంజలి, ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను.** ఆశ్రమాన్ని భరించే శాంతి భూమాతకు ప్రణామములు. ఇదియే మా శాంతి ఆశ్రమ శతాబ్ది శాంతి పుష్పము.

**– స్వామిని వినమ్రానంద సరస్వతి**

ఉత్తరాధికారిణి

# శాంతము లేక సౌఖ్యము లేదు

భగవంతుని సృష్టిలో ప్రతీ జీవరాశి ఎటువంటి అలజడి లేకుండా ప్రశాంతంగా, శాంతిగా జీవించాలని ఆశిస్తుంది. ఎన్ని దాన ధర్మములు చేసినను, జపతపాదులు చేసినను, వేదాంతికైనను శాంతము లేని మనస్సు ఎట్టి సౌఖ్యమును పొందలేదు అని అవతార పురుషులైన వాగ్గేయకారుడు శ్రీ త్యాగరాజువారు తన కీర్తన ద్వారా తెలియజేశాడు. మనస్సును సమస్థితిలో మలచుకోవడానికి వేదము వివిధ రకముల సాధనలను తెలియజేసింది. కావుననే పూజ్య ఓంకారస్వామి వారు ఎటువంటి అలజడులు లేని పర్వత శ్రేణుల మధ్యలో దట్టమైన అరణ్యంలో 1917వ సం॥లో శ్రీ శాంతి ఆశ్రమమును స్థాపించిరి. స్వామీజీ వారి ప్రధాన ఆశయం ప్రతి జీవరాశి శాంతిని పొందాలి. శాంతి ఎలా వస్తుంది! అది మనలోనే ఉంది. 'శాంత్యోయమాత్మా' నీవు శాంత స్వరూపుడవు అని వేదం చెపుతోంది. శాంతిని పొందుటకు ప్రతి ఉచ్ఛ్వాస నిశ్వాసలలో (ఆ పరమాత్మను నేనే) అనే భావన చేయుటచే మనస్సు ఏకాగ్రతను సంతరించుకొని తద్వారా ధ్యాన స్థితిని కలిగి పరమమైన శాంత స్థితి అనుభవంలోనికి వస్తుంది. సోహం భావన చేయడానికి సాధ్యం కాదు. మరి వారికి మార్గం ఏమిటి? అందుకే సద్గురువు, శాస్త్ర జ్ఞానము కలిగినవాడు, బ్రహ్మనిష్ఠుడు, శోత్రియుడు, కరుణాసింధువు అయి ఉండాలని శాస్త్రం చెపుతుంది. ఏ స్థాయిలో వచ్చిన సాధకులకైన, వారికి తగిన స్థాయిలో పూజ్య ఓంకార స్వామి చెప్పగలిగేవారు. సామాన్య ప్రజలకు ప్రతి ఉచ్ఛ్వాస నిశ్వాసలలో జాతి, మత, కుల వివక్షత లేకుండా రామ, కృష్ణ, అల్లా, ఏసు అని భావించమని చెప్పేవారు. అదికూడ చేయలేని వారికి ప్రతి పని చేస్తూ రామ రామ అని ఉచ్ఛరించమనేవారు, జయ జయ రామకృష్ణ హరిఃఓమ్ అని ప్రతి అణువులో భావించమనేవారు. ఈ విధంగా చేయడం మూలంగా మనస్సు ఏకాగ్రతను పొంది తద్వారా ధ్యాన స్థితిని పొంది జనన మరణములకు, సుఖదుఃఖాలకు అతీతమైన పరమ శాంతిని పొందడానికి విశాల భావముతో విశ్వ శ్రేయస్సుకై స్థాపించిన **శాంతి ఆశ్రమము 21, జనవరి 2016 నుండి 21, జనవరి 2017 వరకు శతాబ్ధి ఉత్సవాలను జరుపుకొంటూ ఉన్నది. ది. 21, జనవరి 2017న శతాబ్ధి సంచికను వెలువరుస్తున్నాము.**

ఈ సంచికకు **"శ్రీ శాంతి ఆశ్రమ శతజయంతోత్సవ సంచిక"** అను నామమును ఇచ్చితిమి. ఈ సంచిక కొంత విలక్షణంగా తయారు చేయబడినది. స్వామీజీ జీవిత విశేషాలు, సంక్షిప్తంగా 100 సం॥ల ఆశ్రమ చరిత్ర, మహాత్ముల దివ్య సందేశములు, భక్తుల వ్యాసములు మరియు ఫొటోలతో సర్వాంగ సుందరముగ తీర్చిదిద్దబడినది. ముందుగా తమ దివ్య సందేశములను, వ్యాసములకు అందించిన సాధు పురుషులకు, మహాత్ములకు, భక్తులకు అభినందన పూర్వక వందనములు తెలుపుకుంటున్నాము. ఈ సంచిక కోసం విశేష కృషి సల్పినవారికి, మరియు ఈ సంచికను సుందరంగా తీర్చిదిద్దిన **శ్రీ తిరుమల పబ్లికేషన్స్, కాకినాడ అధిపతి శ్రీ కట్టా వివేకానంద, శ్రీ కె. బాలసుబ్రహ్మణ్యం, శ్రీ తులసి సత్యానందం గార్లకు,** మరియు అజ్ఞాతముగ ఎందరో సహకరించి ఉంటారు. వారందరికీ కూడా మా మనఃపూర్వక కృతజ్ఞతాభివందనములు సమర్పించుకొంటున్నాము.

లోకాస్సమస్తా సుఖినోభవంతు! ఓం శాంతిః శాంతిః శాంతిః

**– ప్రకాశకులు**

# విషయ సూచిక


| MESSAGES | PAGE NO. |
|---|---|
| 1. విశ్వశాంతి నిలయం శ్రీ శాంతి ఆశ్రమం | I |
| 2. **Blessings** - H.H. Sri Swami Padmanabhananda | XVI |
| 3. **దివ్య ఆశీస్సులు** - పూజ్యశ్రీ స్వామి విద్యా స్వరూపానంద | XVIII |
| 4. **దివ్య ఆశీస్సులు** - పూజ్యశ్రీ స్వామి తత్త్వ విదానంద | XIX |
| 5. **Sri Santi Ashram** - H.H. Sri Swami Muktananda | XX |
| 6. **దివ్య ఆశీస్సులు** - పూజ్యశ్రీ స్వామి పరిపూర్ణానందగిరి | XXII |
| 7. **Message** - Hon. Governor Sri. K. Rosaiah | XXIII |
| 8. **Sri Santi Ashram Centenary Celebrations Ki Jai** - Pujya Sri Swami Hamsananda | XXIV |
| 9. **Divine Blessings** - Sri Sri Jagadguru Shankaracharya Mahasamstanam | XXV |
| 10. **దివ్యశీస్సులు** - శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి | XXVI |
| 11. **మంగళాశాసనములు** - శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరంగ రామానుజ జీయర్ | XXVII |
| 12. **Divine Blessings** - Tuli Baba | XXVIII |
| 13. **Blessings** - Kripananda Variar | XXIX |
| 14. **ఆనంద సందేశము** - పూజ్యశ్రీ స్వామి ప్రసన్నానంద | XXX |
| 15. **దివ్య ఆశీస్సులు** - పూజ్యశ్రీ స్వామి కృష్ణానందపురి | XXXI |
| **ARTICLES** | |
| 16. **Birthday Message** - H.H. Sri Swami Omkar | 1 |
| 17. **The Ocean's Message** - H.H. Sri Swami Omkar | 3 |
| 18. **Message for the Golden Jubilee** - H.H. Sri Swami Omkar | 8 |
| 19. **A Master Soul** - Sri Swami Ramananda Tirtha | 10 |
| 20. **The Universal Messiah, The Omkar & His Universal Message** - Sri Swami Brahmananda | 12 |
| 21. **The Universal Home** - Sister Sushila Devi | 15 |
| 22. **Parama Pujya Swami Omkar Swamiji Maharaj Divine Life** - Swami Swarupananda | 17 |
| 23. **Peace Giving - Santi Ashram** - Prof. T.K. Narayanan (Swami Swaroopananda) | 18 |
| 24. **Santi Ashram - Abode of Peace** - Swamini Chandrananda | 21 |
| 25. **My Visit to Sri Santi Ashram, Totapalli Hills** - Swami Guru Bhaktananda | 23 |
| 26. **My Vedic Yajna ritual and the law of Sacrifice** - Swami Manananda | 25 |

| | | |
|---|---|---|
| **27.** | **Mother Maria Entrican -** Excerpts from Swamiji's Auto Biography | **27** |
| **28.** | **My Association with Swami Omkar -** Dr. M. Chenna Reddy | **29** |
| **29.** | **True Friendship -** Dr. K.V. Rama Rao, Ph.D., | **31** |
| **30.** | **The way to Santi Ashram -** Judy Law | **33** |
| **31.** | **Hundred years of Santi Ashram - The Abode of Peace -** Sadhu Prof. V. Rangarajan | **34** |
| **32.** | **Sri Santi Ashram - An Abode of Peace -** Smt. Suvarni Rao | **37** |
| **33.** | **Mission of Peace -** Y. Seshagiri Rao | **38** |
| **34.** | **The Peace Mission - Santi Ashram -** Susarla Hanumantha Rao | **40** |
| **35.** | **Mataji's visit to SouthAfrica -** Kum. Kajal | **41** |
| **36.** | **Our Experiences with Mataji Jnaneswari -** Smt. P. Rajani | **42** |
| **37.** | **My Contact with H.H. Sri Swami Omkar -** Sri Guru Swamy | **43** |
| **38.** | **Shanti Ashram a heaven and a haven on earth-** Sista Shanta Subba Rao | **46** |
| **39.** | **A Homage -** Sri P. Prabhakara Rao | **47** |
| **40.** | **An Abode of Peace -** Dr. T.L. Narasimha Rao | **49** |
| **41.** | **The Mission of Peace -** Elosie Divya Prakasha | **51** |
| **42.** | **Our Association with Mataji in South Africa -** Smt. Madhu Patel | **53** |
| **43.** | **Divine Life Society of South Africa -** Devotees | **54** |
| **44.** | **ఆత్మ స్వరూపులకొక సందేశం –** పూజ్యశ్రీ స్వామి ఓంకార్ | **56** |
| **45.** | **శాంతిని ఉచ్ఛ్వాస నిశ్వాసలలో అనుభవింపుడు –** పూజ్యశ్రీ స్వామి ఓంకార్ | **58** |
| **46.** | **చిరస్మరణీయమైన నా చిన్న అనుభవము –** పూజ్యశ్రీ స్వామి ఓంకార్ | **60** |
| **47.** | **పూజ్యశ్రీ మలయాళ స్వామీజీ పిలుపు –** పూజ్యశ్రీ స్వామి ఓంకార్ | **62** |
| **48.** | **పూజ్యశ్రీ ఓంకార స్వాములవారి 65వ జన్మదినోత్సవ శుభాకాంక్షలు –** పూజ్యశ్రీ స్వామి శివానంద | **64** |
| **49.** | **విశ్వప్రేమ చిహ్నము శ్రీ స్వామి ఓంకార్‌జీ –** పూజ్యశ్రీ స్వామి చిదానంద | **66** |
| **50.** | **శాంతిదూత శ్రీ స్వామి ఓంకార్‌జీ –** పూజ్యశ్రీ స్వామి దేవానంద | **68** |
| **51.** | **ఓంకారస్వామి జన్మదినము –** పూజ్యశ్రీ స్వామి రామానంద తీర్థ | **69** |
| **52.** | **ఓంకార హృదయము –** పూజ్యశ్రీ స్వామి నిత్యానందగిరి | **71** |
| **53.** | **అపరదధీచి –** పూజ్యశ్రీ స్వామి విద్యానంద | **73** |
| **54.** | **ప్రణవ స్వరూపులు శ్రీ మదోంకార స్వాములవారు –** పూజ్యశ్రీ స్వామి సర్వేశ్వరానంద | **74** |
| **55.** | **నిరంజన ప్రణవ స్వరూపులు –** పూజ్యశ్రీ స్వామి రామకృష్ణానంద | **76** |
| **56.** | **శాంతి సౌరభ్యం –** పూజ్యశ్రీ స్వామిని శారదా ప్రియానంద | **77** |
| **57.** | **శ్రీ శాంతి ఆశ్రమం – తపోభూమి –** శ్రీ సద్గురు శివానందమూర్తి | **78** |

| | |
|---|---|
| **58. "మూర్తిదాల్చిన శాంతి జ్యోతి" ఓంకార స్వామీజీ** – పూజ్యశ్రీ స్వామి రామతీర్థ | 79 |
| **59. ఆనంద సందేశము** – భగవాన్ శ్రీ సత్యానంద మహర్షి | 81 |
| **60. శ్రీ రామతీర్థ జీవితం** – అనువాదం: పూజ్యశ్రీ స్వామి కేశవ తీర్థ | 82 |
| **61. శ్రీ శాంతి ఆశ్రమం** – పూజ్యశ్రీ స్వామి నిర్విషయానంద బ్రహ్మచారి | 87 |
| **62. శ్రీ శాంత్యాశ్రమము** – పూజ్యశ్రీ స్వామి విద్యాప్రకాశానందగిరి | 91 |
| **63. విశ్వశాంతి శంఖారావం స్వామి ఓంకార్** – పూజ్యశ్రీ స్వామి మేధానందపురి | 92 |
| **64. క్షమయా సాధ్యతే సర్వమ్** – పూజ్యశ్రీ స్వామి పరిపూర్ణానందగిరి | 94 |
| **65. ఓంకారము** – డా॥ ఉమర్ ఆలీషా నవమ పీఠాధిపతి | 97 |
| **66. ప్రణవము** – బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు | 100 |
| **67. తమ సర్వస్వమును విశ్వశాంతి కొరకు సమర్పించిన ఓంకార స్వామీజీ** – శ్రీ విజ్ఞానానందగిరి మాతాజీ | 102 |
| **68. శ్రీ శాంతి ఆశ్రమము భూలోక కల్పతరువు** – శ్రీ నిర్విశేషానందగిరి మాతాజీ | 103 |
| **69. శాంతి నిలయం** – స్వామిని సేవానంద | 105 |
| **70. అద్వితీయ ఆరామము** – స్వామిని శ్రుతానంద | 106 |
| **71. శ్రీ శాంతి ఆశ్రమం** – స్వామిని విచార స్వరూపానంద | 107 |
| **72. శ్రీ శాంతి ఆశ్రమ ఓంకార స్వాములవారు** – శ్రీ లక్ష్మణస్వామి | 108 |
| **73. "శాంతిదూత" నేనుసైతం** – స్వామి హరిహరానందభారతి | 109 |
| **74. ఓంకార స్వామీజీతో నా స్నేహం** – శ్రీ వి.వి. గిరి | 111 |
| **75. శాంతి నిలయం** – శ్రీ ఖండూభాయ్ దేశాయ్ | 112 |
| **76. మనోమాలిన్యము – ఆత్మ సంస్కరణ** – శ్రీ తెన్నేటి విశ్వనాధం | 114 |
| **77. శాంతి ఆశ్రమంలో ఋషి పుంగవుడు** – శ్రీ భాట్టం శ్రీరామమూర్తి | 116 |
| **78. శాంతి ఆశ్రమ ప్రార్థనల విలువ** – శ్రీమతి సరస్వతి దేవి | 118 |
| **79. వ్యక్తిశాంతి లోకశాంతికెట్లాధారభూతమగును?** – శ్రీ సాధు మార్కండేయ | 120 |
| **80. శాంతి ఎచ్చట లభిస్తుంది?** – శ్రీ రమణజీ | 122 |
| **81. నేనెరిగిన ఓంకార్ స్వామీజీ**– శ్రీ కంభంపాటి రామశాస్త్రి (తారకం) | 124 |
| **82. శ్రీ గురుదేవులతో నా చిన్ననాటి కొన్ని జ్ఞాపకాలు** – శ్రీ కక్కిరాల ఆత్మారాం | 125 |
| **83. చదువు – చదువు – చదువు** – శ్రీమతి గవరసాన సుభద్ర | 128 |
| **84. శ్రీ స్వామి ఓంకార్‌జీ** – బ్రహ్మశ్రీ సాంబమూర్తి | 129 |
| **85. శ్రీశ్రీశ్రీ ఓంకార స్వామికి సమర్పించిన నవశ్లోక సుమమాలిక** – డా॥ కనమలూరు వేంకటశివయ్య | 130 |
| **86. మధుర స్మృతులు** – శ్రీ వింజమూరి రాధాకృష్ణ | 132 |
| **87. నాకు తెలిసిన ఓంకార్ స్వామి** – శ్రీ యాసరపు సత్యనారాయణ | 134 |

| | |
|---|---|
| **88. శ్రీ శాంతి ఆశ్రమంతో నా అనుబంధం** – శ్రీమతి ఇందిర | **135** |
| **89. సద్గురు పరబ్రహ్మణే నమః** – శ్రీ రాంజీ మాష్టారు | **136** |
| **90. భూతల స్వర్గం కోటగిరి శ్రీ శాంతి ఆశ్రమం** – శ్రీ మేళచెర్వు వీరాంజనేయులు | **137** |
| **91. పంచరత్న పద్యమాలిక** – శ్రీ ఆకొండి సూర్యప్రకాశరావు | **138** |
| **92. నేనెరిగిన శాంతి ఆశ్రమం** – శ్రీ గొల్లపూడి నాగేశ్వరరావు | **139** |
| **93. శాంతి ఆశ్రమంతో నా అనుబంధం** – శ్రీమతి చెలికాని శారదాదేవి | **141** |
| **94. స్వర్గధామం శ్రీ శాంతి ఆశ్రమం** – శ్రీమతి కె. సత్యరాణి | **143** |
| **95. అమ్మ అమ్మే** – కుమారి అరిశెట్టి ఇందుమణి | **145** |
| **96. నేను (నా) శాంతి ఆశ్రమం** – శ్రీ గణేష్‌చరణ్ ఆచార్య | **148** |
| **97. ఓంకారస్వామీజీ ఆశీస్సులతో తరించిన మా అమ్మగారు** – శ్రీమతి లలిత | **149** |
| **98. శ్రీ శాంతి ఆశ్రమం – నా అనుభవాలు** – శ్రీమతి గాలి రుక్మిణి | **151** |
| **99. శ్రీ శాంతి ఆశ్రమంలో నా జీవితం** – శ్రీ పోసిన సత్తిబాబు | **152** |
| **100. శాంతి ఆశ్రమం – సాధకులకు స్వర్గధామం** – శ్రీ ఎస్. గణపతిరావు | **153** |
| **101.** శ్రీ శాంతి ఆశ్రమము, శ్రీ స్వామీజీ, శ్రీ మాతాజీగార్లతో నా అనుబంధం – శ్రీమతి యక్కల నిర్మలజ్యోతి | **154** |
| **102. శాంతి ఆశ్రమము – బ్రహ్మసమాజ అనుబంధాలు** – శ్రీమతి టి. రాజ్యలక్ష్మి | **156** |
| **103. విశాఖ శాంతి ఆశ్రమ పాఠశాలతో నా అనుబంధము** – శ్రీమతి కె. కృష్ణకుమారి | **158** |
| **104. శాంతిసుమాలు** – శ్రీ ఆకొండి శ్రీరామ గంగాధరశర్మ | **160** |
| **105. జ్ఞాపకాల పుష్ప సమర్పణ** – శ్రీ ఎ. వీరభద్రరావు | **161** |
| **106. స్వామీజీ బాటలో పయనిస్తాం** – శ్రీమతి మాజేటి సీతాదేవి | **162** |
| **107. ఓం** – శ్రీ ఎం.ఎస్. రంగారావు | **163** |
| **108. సర్వమత సాధనాలయం శ్రీ శాంతి ఆశ్రమం** – శ్రీమతి ఎ. సుగుణ | **164** |
| **109. ఓంకార్ స్వామీజీ నాలో ఉన్నారు** – శ్రీమతి నిర్మల | **166** |
| **110.** ఏం చెప్పేది? ఎలా చెప్పేది? – శ్రీమతి దాసరి శేషారత్నం | **168** |
| **111. సాధకులకు మోక్షధామం శ్రీ శాంతి ఆశ్రమం** – డా॥ వీపూరి సుదర్శన్ | **169** |
| **112. వివిధ భాషలలో శాంతి ప్రార్థన** | **172** |